క్లుప్తంగా

ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

తలకొండపల్లి: మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన మహ్మద్ సర్వర్ (20) బ్రెయిన్ స్ట్రోక్‌తో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రమేష్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. కాసు శ్రీనివాస్‌రెడ్డి రూ. 5000, ప్రభాకర్‌రెడ్డి, రూ. 3000, శ్రీశైలం రూ. 2500 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వాజిద్, గౌస్, జగ్గారెడ్డి, సత్తయ్య, అమృతలింగం, తదితరులు పాల్గొన్నారు.

భూవివాదంలో ఘర్షణ

ఇరువురిపై కేసుల నమోదు

యాచారం: మండల పరిధిలోని మాల్ గ్రామంలో ఓ భూమి వివాదంలో ఇరువురి మధ్యన ఘర్షణ చోటు చేసుకుంది. ఓ సర్వే నంబర్‌లోని పట్టా భూమిపై కొన్నాళ్లుగా వివాదం జరుగుతుంది. శనివారం ఇరువర్గాలు తీవ్ర ఘర్షణకు పాల్పడ్డారు. సమాచారం మేరకు యాచారం ఎస్‌ఐ వెంకటనారాయణ ఘటనా స్థలానికి వెళ్లి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఇరువురు ఫిర్యాదు మేరకు 10 మందిపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నేడు కాంగ్రెస్ బూత్ కమిటీ సమావేశం

ఆమనగల్లు: నేడు కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ బూత్ కమిటీలు, బీఎల్‌ఓల సమావేశం వెల్దండలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు పీసీసీ సభ్యులు అయిల శ్రీనివాస్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి పార్టీ ముఖ్యనాయకులు హాజరవుతారని తెలిపారు. సమావేశానికి కల్వకుర్తి పరిధిలోని అన్ని బూత్ కమిటీల అధ్యక్షులు, బీఎల్‌ఎలు హాజరు కావాలని ఆయన కోరారు.

ఆంజనేయుడికి పూజలు



ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

మంచాల: మంచాల మండలంలోని జాపాల గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపొందాలని కుకుడాల రాంరెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్, సింగల్ విండో చైర్మన్ పుల్లారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజు, స్థానిక నాయకులు పద్మారెడ్డి, చంద్రకాంత్, సతీష్, జంగయ్య, వెంకటేశ్, కుమార్, బుగ్గరాములు, పకీర, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ, సీఐ

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జి ఎంపీడీఓ క్రాంతికిరణ్, ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ సూచించారు. శనివారం ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. యువత, ట్రాన్స్‌జెండర్స్, వృద్ధులకు ఓటు వేసేలా బీఎల్‌ఓలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే గ్రామాల్లో బూత్‌లవారీగా ఓటరు స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. స్లిప్పులు రాని వారు బీఎల్‌ఓలను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నాగరాజు, బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హోం ఓటింగ్

కేశంపేట: రాష్ట్ర ఎన్నికల కమిషన్ 85 ఏళ్లు పైబడిన వారికి, సదరం సర్టిఫికెట్ కలిగి పోలింగ్ కేంద్రం వరకు రాలేని దివ్యాంగులకు ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించింది. అందులో భాగంగా మండలంలో 22 మంది అర్హులు ఉండగా శనివారం 11 మంది హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నారు. మండల ప్రిసైడింగ్ అధికారిగా శిరీష, ఆర్‌ఐ నివేదిక, రెవెన్యూ సిబ్బంది సరస్వతి, శివ పాల్గొన్నారు.

రోడ్డు పక్కనే చెత్త పారబోత

తుర్కయంజాల్ : బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయొద్దని పురపాలక శాఖ అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా.. ప్రజల మాత్రం పట్టించుకోవడం లేదని సంబంధిత శాఖల అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంజాపూర్‌లోని సీఆర్‌పీఎఫ్ కాలనీ, సాయి దయకాలనీ, స్నేహపురి కాలనీ, తుల్జా భవానీ కాలనీ, మైత్రి మీడోస్ కాలనీలకు చెందిన కొందరు చెత్తను సేకరించే స్వచ్ఛ ఆటోలకు అందించకుండా ఖాళీ ప్లాట్లలో, రోడ్ల పక్కన వేస్తున్నారు. దీంతో డంపింగ్ యార్డ్‌లను తలపించేలా చెత్త పేరుకుపోతుంది. దీని వల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. చెత్త పెరిగిపోవడం వల్ల దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి.



రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం

అధికారులుఇప్పటికైనా స్పందించి చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేస్తున్న వారిని గుర్తించి జరిమానా విధించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలి

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జీఎల్ఎన్

కడ్తాల్: నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి(జీఎల్ఎన్), వైస్ఎంపీపీ ఆనంద్ అన్నా రు. శనివారం కడ్తాల్ మండల కేంద్రంలోని పలుకాలనీల్లో, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా, స్థానిక నాయకులతో కలిసి వారు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అసత్య హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, నర్సింహ, లాయక్‌అలీ, రాంచంద్రయ్య, వెంకటేశ్, కృష్ణ, వెంకటేశ్, నాగార్జున, మహేశ్, శ్రీకాంత్, సురేశ్, శ్రీను, ప్రశాంత్, కరుణాకర్ రాఘవ తదితరులు ఉన్నారు.



కడ్తాల్: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాదిగలంతా ఆర్ఎస్‌పీకి మద్దతు పలకాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డా.ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు మాదిగలంతా మద్దతు పలకాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంగ్లి విజయ్‌కుమార్, మబ్బు సాయిలు కోరారు. పార్లమెంటు ఎన్నికలలో మాదిగలు కాంగ్రెస్‌ను ఓడించాలని వారు కోరారు. శనివారం కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ మాదిగల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాదిగలను అవమానించిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న 3 పార్లమెంటు స్థానాలకు గాను ఒక్క స్థానంలో కూడా మాదిగలకు అవకాశం కల్పించకపోవడం కాంగ్రెస్ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన మల్లురవికి నాగర్‌కర్నూల్ టికెట్ ఎలా ఇస్తారని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో కడ్తాల వైస్ఎంపీపీ ఆనంద్, తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, అంబేడ్కర్ జాతర వ్యవస్థాపకుడు సుధాకర్, నాయకులు ఈశ్వర్, వస్పుల సాయిలు, శంకర్, రాజు, రమేశ్, చందు, భీమయ్య, రంజిత్, రాజేందర్, నర్సింహా, కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల అభ్యర్థి క్యామను గెలిపిద్దాం

ఎంపీపీ కృపేష్

ఇబ్రహీంపట్నం రూరల్: బలహీన వర్గాల అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇబ్రహీంపట్నం ఎంపీపీ పీ.కృపేష్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ.. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కృపేష్ మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కనుమరుగవుతున్న కులవృత్తులను ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. నేటి కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు కన్నీళ్లు తప్ప మిగిలిందేమి లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, రవీందర్, దానయ్య, వినోద్, చందు, అయిలయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

యాచారం: కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భువనగిరి ఎంపీగా గెలిపించాలని ఆయన కూతురు అరోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం బీఆర్ఎస్ నాయకులు కొండాపురం శ్రీశైలం, మూడెడ్ల గోవర్ధన్‌రెడ్డిలతో కలిసి శనివారం నందివనపర్తి గ్రామంలో ఆమె కారు గుర్తుపై ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటేసి స్థానికుడైన క్యామ మల్లేష్‌ను గెలిపించాలని ఆమె గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం నందివనపర్తి గ్రామంలో ఉన్న నందీశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మా తండ్రిని ఎంపీగా గెలిపిస్తే నీకు మొక్కులు చెల్లించుకుంటానని నందీశ్వరుడికి మొక్కుకున్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీపీ కృపేష్

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



యాచారం: ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

యాచారం: మండలంలోని తాడిపర్తికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు శనివారం తొర్రుర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మాజీ సర్పంచ్ దూస రమేశ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగయ్య యాదవ్ చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో గ్రామాల్లో అత్యధిక మెజార్టీయే లక్ష్యంగా కృషి చేయాలని పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్, శ్రీను, శివ, వంశీ, రామకృష్ణ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



ఆర్థిక సహాయం అందజేస్తున్న రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: లక్ష్మమ్మ మృతి గ్రామానికి తీరనిలోటని ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామానికి చెందిన నరాల లక్ష్మమ్మ మృతికి జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాంరెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్ పేదల మనిషి

యాచారం: సీపీఎం పార్టీ నుంచి భువనగిరి ఎంపీగా పోటీ చేస్తున్న ఎండీ.జహంగీర్ పేదల మనిషి, ఆయనను ఎంపీగా గెలిపిస్తే పేదల సమస్యలపై పోరాటం చేస్తాడని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. శనివారం మంతన్‌గౌరెల్లి గ్రామంలో సీపీఎం శ్రేణులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇన్నాళ్లు భువనగిరి ఎంపీగా గెలిచిన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఇబ్రహీంపట్నం డివిజన్‌లో పేదలకు వ్యవసాయ భూములు, ఇంటి స్థలాలు దక్కాయంటే దానికి సీపీఎం పార్టీయే కారణమని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తావునాయక్, చందు నాయక్ పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నేతలు

బీజేపీ బలమైన శక్తిగా మారాలి

గోగిరెడ్డి లచ్చిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న లచ్చిరెడ్డి తదితరులు

మంచాల: మంచాల మండలంలో బీజేపీని బలమైన శక్తిగా మారాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. శనివారం మంచాల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీజేపీ మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పెద్ద ఎత్తున యువత బీజేపీలో చేరుతున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజలకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించాలన్నారు. గ్రామాల్లో బలమైన శక్తిగా పార్టీని తయారు చేయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఇన్‌చార్జి నారాయణయాదవ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు భాషయ్య, నాయకులు శ్రీశైలం, నర్సింహరెడ్డి, ప్రకాశ్, కొండల్, శివరాలపాండు, రాజు, మండల ప్రధాన కార్యదర్శి రాజు, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం

మాడ్గుల: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని మాడ్గుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా శనివారం ఇర్విన్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ అభ్యర్థి మల్లురవిని గెలిపిస్తే నిరంతరం ప్రజల మధ్య ఉంటారని అన్నారు. మతతత్వ పార్టీలను తరిమికొట్టి సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు దళపతి గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శివగౌడ్, శ్రీశైలం, యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

ఆమనగల్లు: మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి, జంగారెడ్డిపల్లి గ్రామాలలో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ అమలు చేసే కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు.



ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు

సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యం

ఏఐసీటీఈ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్, డి.సహస్రబుద్ధి

ఇబ్రహీంపట్నం రూరల్: పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని ఏఐసీటీఈ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి. సహస్ర బుద్ధి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజినీరింగ్ విద్యా సంస్థలో శనివారం 23వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎన్ఈటీఎఫ్, ఎన్‌బీఏ, నాక్,ఏఐసీటీఈల చైర్మన్ ప్రొఫెసర్ అనిల్ డి. సహస్రబుద్ధి విచ్చేసి మాట్లాడారు. విద్యార్థుల చదువులు మార్కుల కోసమే కాకుండా సమాజోద్ధరణకు ఉపయోగపడాలన్నారు. మంచి నైపుణ్యం సంపాదిస్తే ఉద్యోగాలకే పరిమితం కాకుండా పెద్ద పెద్ద కంపెనీలు ఏర్పాటు చేసేలా ఎదగాలన్నారు. హైదరాబాద్‌లోని జెఎన్‌టీయూ పరిధిలో ఎన్ఐఆర్ఎఫ్ ఇన్నోవేషన్ కేటగిరీ బ్యాండ్ 101 నుంచి 150 కింద ర్యాంకులు పొందడం శుభపరిణామమన్నారు. విద్యార్థుల ఆవిష్కరణలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఇతర సహకారం అందిస్తున్న యజమాన్యాన్ని అభినందించారు.అధునాతన రీసెర్చ్ డెవలప్‌మెంట్ సౌకర్యాలు ప్రయోగశాలలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందుతున్న విద్యార్థులు పురోగతి సాధించాలన్నారు. విద్యాసంస్థలో స్థాపించిన రీసెర్చ్ బ్లాక్ ఏఐసీటీఈ ఐడియా ల్యాబ్‌లను సందర్శించి అధ్యాపకులు, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యారంగంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, అత్యుత్తమ బోధకులకు, సిబ్బందిని ప్రశంసా పత్రాలు అందించి, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్ సర్దార్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లి , ఎండీ డాక్టర్ హెచ్ఎస్ సైనీ, డైరెక్టర్ వెంకటరావు, ప్రిన్స్‌పాల్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పార్థసారధి, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషి,రంగనాయకులు, సంజీవ్, హరీశ్‌కుంద్రా, కేదార్‌నాథ్, వీకే చారిలు పాల్గొన్నారు.



అధ్యాపకురాలికి జ్ఞాపిక అందజేస్తున్న సహస్రబుద్ధి, కళాశాల వీసీ, ఎండీ

కేసీఆర్‌పై అసత్య ప్రచారం సరికాదు

కడ్తాల్: మాజీ సీఎం కేసీఆర్‌పై సామాజిక మాధ్యమాల వేదికగా కొంతమంది ఆకతాయిలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గత నెల 27న నాగర్‌కర్నూల్‌లో పార్టీ నేతలతో కలిసి రోడ్‌షోలో పాల్గొని అనంతరం హైదరాబాద్ వెళ్తూ , మార్గమధ్యలో శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన, విఠాయిపల్లి గ్రామ సమీపంలో ఓ చాయ్ హోటల్ దగ్గర, లెమన్ టీ సేవిస్తున్న సందర్భంలో కొందరు వ్యక్తులు సన్నివేశాన్ని చిత్రీకరించి, సామాజిక మాధ్యమాల్లో మద్యం సేవిసస్తున్నాడని, మా అధినాయకుడిపై దుష్ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నందున వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించి సీఐ శివప్రసాద్‌కు ఫిర్యాదు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, కల్వకుర్తి, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల బీఆర్ఎస్ అధ్యక్షుడు విజయ్‌గౌడ్, అర్జున్‌రావు, శంకర్, వైస్ఎంపీపీ గోవర్ధన్‌గుప్తా ఉన్నారు.



సీఐకు ఫిర్యాదు పత్రం అందజేస్తున్న నాయకులు

రైతు రుణమాఫీ చేసి తీరుతాం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రైతు రుణ మాఫీ చేసి తీరుతామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గానుగుమార్ల తండా, కానుగుబావితండా, పోచమ్మగడ్డ తండాల్లో, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలాయని, ప్రజలను నట్టేటా ముంచాయని విమర్శించారు. నిరుద్యోగులతో పాటు, అన్ని వర్గాలను విస్మరించాయని దుయ్యబట్టారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయ్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, ప్రధాన కార్యదర్శి లక్పతినాయక్, నాయకులు, తదితరులు ఉన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డిలు శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. మండలంలోని మెదక్‌పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుకు వేసి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలుపించాలని ప్రజలను అభ్యర్థించారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని అంటున్న బీజేపీకి ఓటు వేయవద్దు అని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. పదేళ్లు పాలించి రాష్ట్రాన్ని అప్పుల పాలు జేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేయవద్దని ప్రజలకు పిలుపు నిచ్చారు. దేశంలో ఎన్‌డీఏ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నా అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు ఇంద్రశోభన్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, అంజయ్య, జగన్నాథం, రాజు, మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

కాంగ్రెస్ పాలనలోనే అందరికీ న్యాయం

ఆమనగల్లు: కాంగ్రెస్ పార్టీ పాలనలోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్‌కు అండగా ఉండాలని ఆయన కోరారు. ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో శనివారం మల్లురవికి మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. పోలెపల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ అమలు చేసిన ఆరు గ్యారంటీలు, కేంద్రంలో అధికారంలోకి వస్తే అందించే 5 న్యాయాల గురించి ప్రజలకు ఆయన వివరించారు. పార్లమెంటు ఎన్నికల్లో మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాటనర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, తదితరులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్ : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్‌పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి డింపుల్ రెడ్డి శనివారం పురపాలక సంఘం పరిధి బ్రాహ్మణపల్లిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి తన భర్తను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



తుర్కయంజాల్ : ప్రచారం చేస్తున్న చామల కిరణ్‌కుమార్ సతీమణి డింపుల్‌రెడ్డి

మైనార్టీల సంక్షేమానికి కృషి

ఇబ్రహీంపట్నం రూరల్: మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 50 మంది మైనార్టీ నాయకులు , ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ నరాల విశాల విద్యాసాగర్‌లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ గౌస్, పార్టీలో చేరిన వారు కప్పపహాడ్ మాజీ ఉప సర్పంచ్ మునీర్, ఎండీ షరీఫ్,టీఎస్ఎస్ఎఫ్ నాయకులు లతీఫ్, చంద్‌బాయ్‌లు చేరారు.